అల్లూరి సీతారామరాజు విశాలాంధ్ర పార్వతీపురం మన్యం

పేజి నెం. 7

సోమవారం 1, ఏప్రిల్ 2024

అడవులను సంరక్షించుకోవలసిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉంది

ఏపీ ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ చిరంజీవి చౌదరి

విశాలాంధ్ర - చింతపల్లి: అడవులను సంరక్షించుకోవలసిన బాధ్యత మన్య ప్రాంతంలో నివసించే ప్రతిఒక్కరిపై ఉందని, తద్వారా నీటి వనరులు తగ్గిపోకుండా జాగ్రత్త పడవలసిన బాధ్యత కూడా ఉందని ఆంధ్రప్రదేశ్ అటవీ శాఖ ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ చిరంజీవి చౌదరి అన్నారు. పాడేరు, చింతపల్లి డీఎఫ్ఓ లు వినోద్ కుమార్, నిషాద్ సూర్య నారాయణ, స్క్వాడ్ డీఎఫ్ఓ సోమసుందర్‌లతో కలస ఆదివారం చింతపల్లి అటవీశాఖ కార్యాలయం, ఆర్ వి నగర్ పాత టేకు ప్లాంటేషన్, చింతలూరు కలప డిపోలను సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చింతపల్లిలో అటవీశాఖ డివిజనల్ కార్యాలయం నూతనంగా ఏర్పాటు చేయడం జరిగిందని, త్వరలో ఇక్కడ డివిజనల్ కార్యాలయానికి సంబంధించి అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారు. రూ.90 లక్షల నిధులతో అటవీశాఖ కార్యాలయం రూ.60 లక్షల నిధులతో ఉద్యోగుల నివాస గృహాలను నూతనంగా నిర్మిస్తున్నామన్నారు. అటవీశాఖ సిబ్బంది అడవుల్లోకి తరుచు వెళ్లాలని, కొందరు ఆకతాయిలు అడవులకు నిప్పుపెట్టడంవలన అడవులు అగ్నికి ఆహుతి అవుతున్నాయన్నారు. అడవులను రక్షించే బాధ్యత మన్య ప్రాంతంలో నివసించే ప్రతి ఒక్కరిపై ఉందని, అడవుల్లో నీటి వనరులు తగ్గిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీసీఎఫ్ కంటనారెడ్డి, సబ్ డీఎఫ్ ఓ ఎస్వీఎస్ రాజు, స్థానిక రేంజ్ అధికారి ఎల్లినే పాత్రుడు, డీఆర్వో వెంకటరావు, అటవీశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

వైఎస్ఆర్సీపి ప్రజాబలాన్ని చూసి ఓర్వలేని ప్రతిపక్షాలు

విశాలాంధ్ర-పెదబయలు : ప్రజల్లో వైకాపాకు వస్తున్న స్పందనను చూసి ఓర్వలేని ప్రతిపక్షాలు వైకాపాపై అసత్య ప్రచారాలు చేస్తున్నాయని వైఎస్ఆర్సీపి సీనియర్ నాయకులు కొమ్మ బాలరాజు అన్నారు ఆదివారం స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అరకు నియోజకవర్గంలోని ప్రతి మండలంలోని ప్రజలు వైసీపీకి అభిమానం ఆదరణ చూపుతున్నారని, సీఎం జగన్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో గిరిజనులకు అందుతున్నాయని, జగన్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో గిరిజన ప్రాంతం అభివృద్ధి ఎంతగానో జరిగిందని దశాబ్దాలుగా రహదారి సౌకర్యంలేని గిరి గ్రామాలకు వైకాపా ప్రభుత్వ హయాంలో 90% రహదారులు పూర్తి చేశామని అన్నారు అలాగే త్రాగునీరు విద్య వైద్యం పూర్తిస్థాయిలో గిరిజనులకు అందించిన ఏకైక ప్రభుత్వం వైకాపా ప్రభుత్వమని తెలిపారు వైకాపా ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న ఆధారణ ఓర్వలేక ప్రతిపక్షాలు కపట నాటకాలు ఆడుతూ వైకాపా ప్రభుత్వానికి ప్రజల్లో స్పందన లేదని పత్రిక ప్రకటనలు ఇవ్వడం హాస్యాదంగా ఉందన్నారు. గ్రామసచివాలయాలు వ్యవస్థ ఏర్పాటుచేసి ప్రజలకు పారదర్శకమైన పాలన వైఎస్ఆర్సీపి ప్రభుత్వం అందిస్తుందని. ప్రతిపల్లెలో ప్రతి గ్రామంలో వైఎస్ఆర్సీపి పార్టీకి ప్రత్యేకమైనటువంటి ప్రజా ఆదరణ చూపుతూ ప్రజలు సంఘీభావం తెలుపుతూ మళ్లీ వైఎస్ఆర్సీపి పార్టీకే మద్దతు ఇస్తున్నామని, అరకు నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థి రేగం మత్స్య లింగం అత్యధిక మెజారిటీతో గెలిపించి తీరుతామని అంటున్నారన్నారు.

పాడేరు ఎమ్మెల్యే అభ్యర్థి కిల్లో వెంకట రమేష్ నాయుడుకు అభినందనలు

విశాలాంధ్ర-జికే వీధి: జికె వీధి మండలం బిజెపి జనసేన టిడిపి పొత్తులో భాగంగా ఉమ్మడి అభ్యర్థి ,కిల్లు వెంకట రమేష్ నాయుడు ను గూడెం కొత్త వీధి మండలం కి చెందిన బిజెపి, జనసేన, టీడీపీ పార్టీ ముఖ్య నాయకులు కలిసి అభినందనలు తెలిపారు. ఈమేరకు ఆదివారం నాడు నాయకులు ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. బొండ్ల చిరంజీవి, సర్పంచ్ బుజ్జి బాబు, కాసు శేఖర్, బత్తుల సిద్ధార్థ మార్క్, కొయ్యం బాబు, లకే రామారావు, గుమ్మడి రాజు తదితరులు రమేష్ నాయుడు ను కలిసిన వారిలో ఉన్నారు.

రెబల్ అభ్యర్థిగా గిడ్డి ఈశ్వరిని గెలిపించుకుంటాం

విశాలాంధ్ర-జి. మాడుగుల : మండలంలోని టీడీపీ నాయకులు ముమ్మడిగా గిడ్డి ఈశ్వరి గెలుపుకు కృషి చేయాలని, జి.మాడుగుల మండల అధ్యక్షులు వంతల. కొండలరావు అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ సభ్యత్వం లేనివారికి అసెంబ్లీ స్థానం శాసన అభ్యర్థిగా కిల్లో రమేష్ నాయుడు టికెట్ కట్టబెట్టారని ఆకవు పలకారు, గత ఏడు సంవత్సరాల నుండి పాడేరు నియోజకవర్గంలో గిడ్డి ఈశ్వరి పాడేరులో తెలుగుదేశం పార్టీ ప్రతిభించి కుంటు, కాపాడు కుంటు ప్రస్తుత పాడేరు నియోజకవర్గం ఇంచార్జ్ గిడ్డి ఈశ్వరి తెలుగుదేశం పార్టీ కాపాడు కుంటు వచ్చారు. పాడేరు నియోజకవర్గంలో ఐదు మండలంలో నాయకులు, కార్యకర్తలు సైనికులుగా తీర్చి దిద్దిన నాయకురాలు గిడ్డి ఈశ్వరి మాత్రమే, అని మాట్లాడారు. రెబల్ అభ్యర్థిగా పాడేరు నియోజకవర్గంలో గిడ్డి ఈశ్వరి గెలుపించుకుంటాము అని జి. మాడుగుల మండల నాయకులు ముకుమ్మడిగా నిర్ణయాలు తీసుకున్నాం, ఆదివాసీల చట్టాలు, ఆదివాసీల కష్టాలు తెలిసి పోల్లాడే ఓడాల్సింది ముందు ఉండే దమ్ము ఉన్న మన్యం పులి గిడ్డి ఈశ్వరి మాత్రమే మా ప్రజలు గుండెల్లో ఉన్నారు, రెబల్ అభ్యర్థిగా గెలుపించుకుంటాం తెలియజేస్తున్నాము, పాల్గొన్నవారు సూపర్ సర్పంచ్ గెమ్మెలి కొండబాబు, ఎంపీటీసీ కొర్ర చంద్రరావు, సూపర్ ఎంపీటీసీ మాత్తే రామారావు, మండల ప్రధాన కార్యనిర్వహక కార్యదర్శి కిముడు. కళ్యాణ్ మండల తెలుగు యువత ప్రధాన కార్యదర్శి లకే రామకృష్ణ, కట్టర్ ఇంచార్జ్ వంజరి చిరంజీవి నాయుడు, అరకు పార్లమెంట్ మహిళా కార్యదర్శి గబ్బాడి, కుమారి, టిఎన్ఎస్ఎఫ్ నితీన్ కొటారి కొండబాబు, శ్రీనివాస్, సింహాచలం, రాజు, వరహాలు బాబు తదితరులు పాల్గొన్నారు.

చెక్‌పోస్ట్‌ల వద్ద మరింత నిఘా

విశాలాంధ్ర-పాచిపెంట : పాచిపెంట మండల సరిహద్దు ప్రాంతాలలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్ట్‌ల వద్ద మరింతనిఘా పెంచారు. ఆంధ్ర ఒడిస్సా సరిహద్దు ప్రాంతమైన పీకోవలస ఘాట్ రోడ్డు వద్ద ఒక చెక్‌పోస్ట్ ఉండగా పాచిపెంట పద్మాపురం మధ్యలో మరో చెక్ పోస్ట్ ని ఏర్పాటు చేశారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో అక్రమ నిధుల గుట్కాతోపాటు సారా గంజాయి వంటి మత్తు పదార్థాలు నిరోధించడంతోపాటు అనుమతులు లేని వాహనాలను తనిఖీ చేస్తున్నారు. పద్మాపురం జంక్షన్ వద్ద ఒడిస్సా నుండి అక్రమ వైద్యం రాకుండా ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు వాహనదారులు ఎక్కడ నుండి ఎక్కడికి వెళుతున్నారు అన్న కచ్చితమైన సమాచారాన్ని సేకరించిన వాహన ధ్రువ పత్రాలను కూడా పరిశీలిస్తున్నారు.

చంద్రబాబునాయుడు వ్యాఖ్యలు సరికాదు

అరుకు ఎమ్మెల్యే అభ్యర్థి రేగం మత్స్యలింగం

విశాలాంధ్ర-హుకుంపేట : వైఎస్ఆర్‌సీపీ సింగనమల అసెంబ్లీ టికెట్ టిప్పర్ డ్రైవర్ వీరాంజనేయులుకు టికెట్ ఇవ్వడంపై చంద్రబాబునాయుడు చులకనభావంతో చేసిన విమర్శలు సరికాదని అరుకు ఎమ్మెల్యే అభ్యర్థి రేగం మత్స్యలింగం అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన స్థానిక నాయకులతో కలిసి నిరసన వ్యక్తం చేస్తు స్థానిక పార్టీ కార్యాలయం ఎదురుగా మోదకొండమ్మ అమ్మవారి ఆలయం ఎదురుగా ప్రధాన రహదారిలో మానవహారం చేశారు. అనంతరం స్థానిక విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. బలహీన వర్గాలంటే చంద్రబాబుకు చిన్నచూపు అన్నారు. ఉన్నత విద్య అభ్యసించిన వీరాంజనేయులు చంద్రబాబు హయాంలో ఉద్యోగం రాకపోవడం వలనే టిప్పర్ డ్రైవర్ గా మారి తన కుటుంబాన్ని పోసిస్తు న్నారని అలాంటి ఆయనకు విమ ర్శలు చేయడం సరికాదని ఆయన హెచ్చరించారు. జగనన్న అన్ని వర్గాల వారికి న్యాయం చేస్తు అసెం బ్లీ టికెట్ కేటాయించడంపై చంద్రబా బు ఓర్వలేక ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. చంద్రబాబుని రాష్ట్ర ప్రజలు మరో సారి ఒడించి బుద్ధి చెప్పే రోజులు దగ్గర పడ్డాయని అన్నారు. ఈకార్య క్రమంలో మండల అధ్యక్షుడు గెమ్మె లి కొండబాబు, విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి భూషణ్,మార్కెట్ యార్డ్స్ చైర్మన్ కొండలరావు, మాజీ ఎంపిపి బత్తిరి రవిప్రసాద్, స్థానిక సర్పంచ్ సమిద వెంకటపూర్ణి మ,నాయకులు సదాశివరావు, రాజారావు, మహేష్, వెంకట్, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

అడవులు కాలిపోతుంటే అటవీ అధికారులు ఏమి చేస్తున్నారు

విశాలాంధ్ర-సీలేరు : అడవులు కాలిపోతుంటే అటవీ అధికారులు ఏమి చేస్తున్నారని సిపిఎం గాలికొండ ఎంపిటిసి అంపురంగి బుజ్జిబాబు ప్రశ్నించారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ మారుమూల గ్రామాల్లో ఉన్న పివిటిజి గ్రామాలకు కరెంట్, ఇతర సమస్యలు పరిష్కారం చేయాలని కోరితే అటవీ అధికారులు చట్టాలను అడ్డుపెట్టి పేద గిరిజనులకు అన్యాయం చేస్తున్నారని, రాష్ట్రపతి ఆదేశాల మేరకు పివిటిజి గ్రామాలకు కరెంట్ సౌకర్యం కల్పించాలని మంజూరు చేస్తే కరెంట్ వైర్లు అడ్డుగా ఉన్న చెట్టు కొమ్మలు తొలగిస్తే మాత్రం గిరిజనులపై కేసులు పెట్టడానికి సిద్ధపడడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఇప్పటికైనా అటవీ అధికారులు గిరిజనులపై పెత్తనం చేయకుండా అడవిని కాపాడాలని కోరారు.

టీడీపీ అభ్యర్థికే అరుకు టికెట్ ఇవ్వాలి

విశాలాంధ్ర-హుకుంపేట : రానున్న ఎన్నికల్లో తెదేపా పార్టీ అభ్యర్థులకు మాత్రమే అరకు నియోజకవర్గ టికెట్టు కేటాయించాలని మండల పార్టీ అధ్యక్షులు తులసీరావు డిమాండ్ చేశారు. స్థానిక తెదేపా పార్టీ కార్యాలయం వద్ద నాయకులు, కార్యకర్తలు తో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరకు నియోజకవర్గంలో తెదేపా అనేకులు సీనియర్ నాయకులు ఉన్నారని వారికి కాకుండా ఇతర పార్టీ నాయకులకు టికెట్లు కేటాయించ చటం అధిష్ఠానం మానుకోవాలని కోరారు. కూటమిలో భాగంగా బిజెపీ నాయకులకు టికెట్లు ఇస్తే స్థానిక తెదేపా నాయకులు మద్దతు ఇవ్వటం కష్టతరమని స్పష్టంచేసినట్లు ఆయన తెలిపారు. బిజెపీ, తెదేపా అధిష్ఠాన నాయకులు చర్చించి అరకు నియో జకవర్గంలో తెదేపా నాయకులకు ఇవ్వాలని లేని పక్షంలో అరకులో తెదేపా భారీ ఓటమి పాలవుతుందని తెలిపారు. ఈ

పాడేరు తెదేపా టిక్కెట్ ఎవరికిస్తే గెలిపిస్తారు : సర్పంచ్ బుజ్జిబాబు

విశాలాంధ్ర-జికే వీధి: పాడేరు అసెంబ్లీ ఎమ్మెల్యే టిక్కెట్ తెదేపా నుండి ఎవరికిస్తే గెలిపిస్తారని తెదేపా నాయకులకు దేవరాపల్లి సర్పంచ్ బుజ్జిబాబు సిరిబాల ప్రశ్నించారు.పాడేరు తెదేపా టిక్కెట్ కోసం చాలామంది ప్రయత్నం చేసారని, అందరి మీద సర్వేలు జరిపించి కిల్లు రమేష్ నాయుడికి చంద్రబాబు నాయుడు టిక్కెట్ ఇస్తే టిక్కెట్ ఆశావాహులంతా ఒక్కసారి ఆగ్రహావేశాలకు గురికావడం ఆశ్చర్యమనిపించిందన్నారు. మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరికి టిక్కెట్ ఇస్తే మిగతా ఆశావాహులు ఆమెను గెలిపించడానికి సహకరిస్తారా?లేదా మాజీ జెసిని చైర్మన్ ఎంవివి ప్రసాద్ కు గానీ కొట్టగుల్లు సుబ్బారావుకు గానీ లేదా మిగతా ఎవరికైనా టిక్కెట్ ఇస్తే గిడ్డి ఈశ్వరీ సహకరిస్తారా?ఎవరికి టిక్కెట్ ఇచ్చిన తెదేపా టిక్కెట్ కదా ఇవ్వాలని గుర్తించాలన్నారు. మొన్నటి వరకు బిజెపికి టిక్కెట్ కేటాయిస్తారనగానే బిజెపి ఎంపీ అభ్యర్థి కొత్తపల్లి గీత ఇంటి చుట్టు ప్రదక్షణలు చేయలేదా? గత 20 సంవత్సరాల నుండి ఇలాగే చేసి తల్లి కాంగ్రెస్ ని పిల్ల కాంగ్రెస్ ని గెలిపించారన్నారు. ఆ రిపోర్ట్ అన్ని చంద్రబాబునాయుడు దగ్గర ఉన్నాయని, టిడిపికి టిక్కెట్ కావాలన్నా టిక్కెట్ ఇవ్వరని, .రాష్ట్రంలో కూటమి గెలుస్తుందని, టిక్కెట్ ఆశించిన నాయకులకు సముచిత స్థానం ఉంటుందని తెలుసుకోవాలన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వారిని చూసి నేర్చుకోవాలని, ఆ పార్టీలో కూడా చాలామంది టిక్కెట్ ఆశించారు.ఒక్కరికే టిక్కెట్ ఇచ్చారని, .వారు గెలిపించుకోడానికి ప్రయత్నం చేస్తున్నారు కదా రాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓడిపోయి పాడేరులో గెలిపించుకోవాలని వారి ప్రయత్నాన్ని చూసి మనం సిగ్గుపడాలని హేతువు పలికారు. మనస్సు మార్చుకొని తెదేపా ని గెలిపించడానికి కృషి చేద్దాం అని నాయకులకు ఆయన సూచించారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు డిగ్రీ విద్యార్థులు దుర్మరణం

విశాలాంధ్ర-పాడేరు: రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్న ఘటనలో ఇద్దరు యువకులు మృతి చెందగా, మరోకరికి కాలు విరిగిపోయి విశాఖ కేజీహెచ్ లో చికిత్స పొందుతున్నాడు. వివరాల్లోకి వెళితే పాడేరు మండలం సంతగుండు వద్ద శనివారం అర్ధరాత్రి 2 గంటల సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ ఘటనలో చింతపల్లి మండలం లోతుగెడ్డ పంచాయితీ మేడూరు గ్రామానికి చెందిన కొర్రా చిరంజీవి అనే యువకుడు ఘటనా స్థలంలోనే మృతి చెందాడు. అదేవిధంగా చిరంజీవి స్నేహితుడు శంకర్ అనే యువకుడు పాడేరు జిజీహెచ్ కు తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందాడు. మరో ద్విచక్రవాహనంపై ఉన్న వ్యక్తి కాలు విరిగిపోయి, పరిస్థితి విషమంగా ఉండటంతో హుటాహుటిన విశాఖ కేజీహెచ్ కు తరలించారు. మృతులు ఇరువురు విశాఖలో ఏ.వి.ఎన్ కళాశాలలో డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్నారు. ఘటన అర్ధరాత్రి జరగడంతో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. సంతగుండులో జరుగుతున్న శుభకార్యక్రమానికి వచ్చారన్న అనుమానం బంధువులు వ్యక్తం చేశారు. రెండు ద్విచక్ర వాహనాలు ఘటనా స్థలంలోనే ఉన్నాయి. పాడేరు ఎస్సై లక్ష్మణరావు ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జర్నలో దోమల నివారణ చర్యలు పరిశీలన

- గ్రామాల్లో ఫీవర్ సర్వలెన్స్ పై దృష్టి సారించాలి
- సమిష్టి కృషితో మలేరియా అదుపులోకి...
- జిల్లా మలేరియా అధికారి డా. జగన్ మోహనరావు

విశాలాంధ్ర-గుమ్మలక్ష్మీపురం: గ్రామాల్లో ఫీవర్ సర్వలెన్స్ చేపట్టి మలేరియా, డెంగ్యూ మొదలగు జ్వరాలను సత్వరమే గుర్తించాలని జిల్లా మలేరియా అధికారి (డిఎంఓ) డాక్టర్ టి. జగన్ మోహనరావు స్పష్టం చేశారు. గుమ్మలక్ష్మీపురం మండలం జర్న గ్రామాన్ని శనివారం రాత్రి వైద్య బృందంతో సందర్శించి దోమల నివారణకు సిబ్బంది అక్కడ చేపట్టిన ఫాగింగ్ నిర్వహణను పరిశీలించారు. అదే రోజు గ్రామంలో దోమల నివారణ మందు స్ప్రేయింగ్, ఫీవర్ సర్వలెన్స్ చేయడం జరిగింది. జ్వర నిర్ధారణ పరీక్షల నివేదికలను ఆయన పరిశీలించారు. అక్కడి ప్రజలతో మాట్లాడి ఆరోగ్య సమస్యలను తెలుసుకున్నారు. ఎవరికైనా జ్వరం అనిపిస్తే గ్రామంలో ఉన్న వైద్య సిబ్బందికి వెంటనే తెలియజేయాలన్నారు. దోమ తెరలు వినియోగంపై అవగాహన కల్పించారు. వేసవి రీత్యా శరీరంలో నీటి శాతం తగ్గకుండా వస్తుండడి తరచుగా నీరు, ద్రవాలు తీసుకోవాలని లేకపోతే శరీర ఉష్ణోగ్రతలు పెరుగుతాయని, పిల్లల విషయంలో మరింత శ్రద్ధ చూపాలని వివరించారు. వైద్య సిబ్బంది ఎప్పటికప్పుడు ఫీవర్ సర్వే చేపట్టి జ్వర లక్షణాలున్న వారిని గుర్తించిన వెంటనే నిర్ధారణ పరీక్షలు జరపాలని ఆదేశించారు. సిబ్బంది సమన్వయంతో దోమల నివారణ చర్యలు చేపట్టి, డ్రైడే పాటించేలా ప్రజల్లో చైతన్యం తీసుకురావాలన్నారు. సమిష్టి కృషితో జ్వరాలు ప్రబలకుండా నివారించవచ్చని అన్నారు. అనంతరం డాక్టర్ జగన్మోహన్ దుడ్డుఖల్లు పిహెచ్సి తనిఖీ చేశారు. ఓపి, ల్యాబ్ రికార్డులు తనిఖీ చేసి జ్వరాలు ఏమేరకు నమోదు అవుతున్నాయి, వాటి నిర్ధారణ పరీక్షల నివేదికలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ సూర్యనారాయణ, సబ్ యూనిట్ అధికారి నారాయణరావు, పంచాయతీ సెక్రటరీ రామకృష్ణ, ఈఓ సత్యరాజు, ఎంటిఎస్ ఆదినారాయణ, వైద్య సిబ్బంది కావేరి, రోషిణి, ధర్మారావు, గోవిందరావు, అంగన్వాడీ సిబ్బంది శోభారాణి, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు ఉన్నారు.

నవోదయ ఫలితాల్లో కృషి స్కూల్ విద్యార్థులు ఇద్దరు ఎంపిక

విశాలాంధ్ర,సీతానగరం: ఆదివారం సాయంత్రం ప్రకటించిన జవహర్ నవోదయ విద్యాలయ సమితి 6వతరగతి ప్రవేశపరీక్ష ఫలితాలలో కృషి విద్యానికేతన్ నుండి ఇద్దరువిద్యార్థులు ఎంపిక అయ్యారని కరస్పాండెంట్ ద్వారపురెడ్డి శ్రీనివాసరావు తెలిపారు. బగ్గందొరవలస గ్రామానికి చెందిన లబ్బ మురళి-అరుణకుమారిల కుమార్తె లబ్బ భరిష్మ బెవర గోవిందరావు -గౌరీశ్వరిల కుమారుడు బెవర యతీష్‌చంద్రలు ఎంపికయ్యారని చెప్పారు. వారిద్దరి ఎంపికపట్ల ఉపాధ్యాయ సిబ్బంది, తల్లిదండ్రులు, తోటి విద్యార్థులు అభినందించారు. సీతానగరం మండలంలోని బగ్గందొర వలస- గెడ్డలుప్పికూడలివద్ద ఉన్న కృషి విద్యానికేతన్ 2016 నుండి 2024 వరకు వరుసగా తొమ్మిదిసంవత్సరాలు ఉపాధ్యాయసిబ్బంది కృషిఫలితంగా నవోదయకు 18మంది విద్యార్థులు ఎంపికయ్యారని కరస్పాండెంట్ శ్రీనివాసరావు చెప్పారు. ఈవిజయాలసాధనకు నిరంతరం కృషిచేసిన ఉపాధ్యాయులకు సహకరించిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఆహ్లాదకరమైన వాతావరణం, పోటీ ప్రపంచానికి తగినవిధంగా క్రీడా మైదానం కలిగిన పాఠశాలగా కృషి స్కూల్ అని కరస్పాండెంట్ శ్రీనివాసరావు తెలిపారు.సాధారణ విద్యతోపాటు కేంద్ర, రాష్ట్రపరిధిలోగల అన్నిపాఠశాలల ప్రవేశ పరీక్షలకు తామువిద్యార్థులకు ప్రత్యేక శిక్షణతరగతులు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు.

102, 104, 108 డ్రైవర్లకు శిక్షణా తరగతులు

విశాలాంధ్ర - బెలగాం : 102, 104, 108 వాహనాల జిల్లా ఫ్లీట్ మేనేజర్ రామకృష్ణ 102, 104, 108 పైలట్లకు ఆదివారం పార్వతీపురం ఎన్జీవో హోంలో శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా వాహనాల కండిషన్ ను ఎప్పటికప్పుడు పరిశీలించి ఏదయినా మేజర్ ప్రాబ్లమ్స్ ఉంటే తనదృష్టికి తీసుకొని రావాలన్నారు. వాహనాల యొక్క కండిషన్, ఫిట్ నెస్ ను, వాటి పరిస్థితిని పరిశీలించి వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి తరలిస్తున్న రోగులకు మంచి సేవలను అందించాలని సూచించారు. వాహనాల పనితీరు పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. 102, 104, 108 సేవల పట్ల సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో 108 %ం%104 జిల్లా మేనేజర్లు మన్మధరావు, దుర్గాప్రసాద్, 102, 104, 108 ఆపరేషన్ ఎక్సిక్యూటివ్‌లు విజయకుమార్, రాజశేఖర్, మురళీకృష్ణ సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన ఎంపీ అభ్యర్థి తనూజారాణి

విశాలాంధ్ర-పార్వతీపురం : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అరకు పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి గుమ్మ తనూజారాణి ఆదివారం సాయంత్రం పార్వతీపురం నియోజకవర్గ ఎమ్మెల్యే, వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అలజంగి జోగారావు ను క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు .ఈసందర్భంగా ఎమ్మెల్యే జోగారావు ఎంపీ అభ్యర్థిని శుభాకాంక్షలు తెలియజేశారు. పార్వతీపురం నియోజకవర్గం నుంచి అత్యధిక స్థాయిలో మెజారిటీ లభించడం ఖాయమని, మీరు ఎంపీగా గెలుపొందడం తథ్యమని తెలియజేశారు. ఈకార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలకు ఎంపి అభ్యర్థిని పరిచయం చేశారు.

రెండోసారి ఎమ్మెల్యేగా తనకు అవకాశం కల్పించండి

వైఎస్సార్సీపీ అభ్యర్థి జోగారావు విజ్ఞప్తి

విశాలాంధ్ర-పార్వతీపురం/బలిజిపేట: రాష్ట్రంలో వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి గతఐదేళ్లుగా చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి తనకు రెండోసారి ఓటు వేసి ఎమ్మెల్యేగా చేయాలని సిటింగ్ ఎమ్మెల్యే, పార్వతీపురం వైఎస్ఆర్సిపి అభ్యర్థి అలజంగి జోగారావు తెలిపారు.ఆదివారం ఆయన ఎన్నికల ప్రచారాన్ని నియోజక వర్గంలోని మూడు మండలాల పరిధిలో పలుగ్రామాల్లో వ్యక్తిగతంగా నిర్వహించారు. పార్వతీపురం పట్టణంలో రాష్ట్ర టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్, పట్టణ ప్రజా ప్రతినిధులు నాయకులతో కలిసి నిర్వహించారు. నియోజకవర్గంలో గతఐదేళ్లలో యెనలేని అభివృద్ధి పనులు పూర్తిచేసినట్లు తెలిపారు. అందరికీ 24గంటలపాటు అందుబాటులో ఉండి ప్రజల కష్ట సుఖాల్లో పాల్గొనడం జరిగిందన్నారు. రానున్న ఎన్నికల్లో తనకు రెండోసారి అవకాశాన్ని ఇవ్వాలని ఇంటింటికి వెళ్లి విజ్ఞప్తిచేస్తున్నారు. పల్లె గ్రామాల్లో ఆయనవెళ్ళి అవ్వా తాతలని, అక్కా చెల్లెళ్లను, యువతీ యువకులను, వయోజనులను, వికలాంగులను, వృద్ధులను కలిసి ఓటును వేయాలని కోరుతున్నట్లు తెలిపారు. తెల్లవారు జామునుండి రాత్రివరకు నేరుగా ఆయనే ఇంటింటికి వెళ్లి ప్రజలను, ఓటర్లను కలిసి విజ్ఞప్తి చేస్తున్నారు. పలు గ్రామాల్లో జరిగిన వివాహ తదితర కార్యక్రమాల్లో పాల్గొనడంతో పాటు పలువురిని పరామర్శ చేసే కార్యక్రమాల్లో కూడా పాల్గొంటున్నారు.ఇదిలా ఉండగా సీతానగరం మండలంలోని వైఎస్సార్సీపీ ప్రజా ప్రతినిధులు, నాయకులు పల్లుగ్రామాల్లోకి వెళ్లి జోగారావుకు ఓటువేయాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు మాజీ జెడ్పీ చైర్మన్ వాకాడ నాగేశ్వర రావు,పార్టీ అధ్యక్షులు బొంగు చిట్టిరాజు, ఎంపిపి ప్రతినిధి బలగ శ్రీరాములు నాయుడు, జెడ్పీటీసి మామిడి బాబ్జిలు తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రకారం ప్రచారం చేస్తున్నామని తెలిపారు. బలిజిపేట మండలంలో గురువారం సాయంత్రం ఎన్నికల అధికారుల అనుమతితో సిద్ధం సభను సుభద్రలో ఎమ్మెల్యే జోగారావు నిర్వహించారు. అనూహ్య స్పందన వచ్చిందని జెడ్పీటీసీ అలజంగి రవికుమార్, ఎంపిపి ప్రతినిధి జగన్మోహన్, వైస్ ఎంపిపి వెలిసెట్టి, మండల వైఎస్ఆర్సీపీ అధ్యక్షుడు మరణి కృష్ణ తదితరులు తెలిపారు.వారు కూడా ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు.పార్వతీపురం పట్టణంలో, గ్రామీణ ప్రాంతంలో ప్రచారాన్ని పార్టీనేతలు, ప్రజాప్రతినిధులు నిర్వహిస్తున్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లోకి రావడంతో ఎమ్మెల్యే జోగారావు, వైఎస్సార్సీపీ నాయకులు వ్యక్తిగతంగా ప్రచారానికి ప్రాధాన్యత ఇస్తున్నారు.

నిరంతరం వాహనాలు తనిఖీలు నిర్వహిస్తున్న ఎస్‌వి, ఎఫ్ఎస్ టీములు

విశాలాంధ్ర - సీతానగరం : ఎన్నికల ప్రవర్తనా నియమావళి తూచ తప్పకుండా పాటించాలని తెలియ జేస్తూ వాహనాల మండల ఎన్నికల ప్రవర్తనా నియమావళి అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు(ఎఫ్. ఎస్.టి బృందాలు) ముమ్మరంగా తనిఖీలు చేస్తున్నారు.ఎస్ఐ రాజేష్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది కూడా తనిఖీలు చేస్తున్నట్లు తెలిపారు.ఇదిలా వుండగా జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాలు మేరకు పార్వతీపురం ఆర్ ఓ ఆదేశాలు సూచనల మేరకు ఎన్నికల మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ అమలుకు తగు చర్యలు తీసుకుంటున్నారు.పార్వతీపురం ఎన్నికల రిటర్నింగ్ అధికారి మండలానికి రెండు టీములు ఏర్పాటుచేయడం జరిగిందని, ఉదయంపూట ఒక టీమ్, రాత్రి పూట ఒక టీమ్ పర్యవేక్షణ చేస్తుందని పర్యవేక్షకులు చిన్నారావు, మురళీలు తెలిపారు. ఒక్కో టీంకు ఒక్కో వాహనం కేటాయించి పర్యవేక్షకుడు, ఇద్దరు పోలీస్ సిబ్బంది, ఒక వీడియోగ్రాఫర్ ఉంటున్నట్లు తెలిపారు. 24గంటలపాటు ఎన్నికల ప్రవర్తనా నియమావళి పరిశీలన చేస్తూ వాహనాలు తనిఖీలు చేపడుతున్నట్లు తెలిపారు.వీరితోపాటు మండల స్థాయిలో ఎన్నికల మోడల్ కోడ్ అమలు అధ్యక్షతన మోడల్ కోడ్ ఆఫ్ కాండక్టును తహశీల్దార్ శ్రీనివాసరావు, ఎస్ఐ రాజేష్ లు పర్యవేక్షణ చేస్తున్నారు.

పంచాయతీల్లో చలివేంద్రాలు ఏర్పాటు

విశాలాంధ్ర-సీతానగరం: జిల్లా కలెక్టర్, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి ఆదేశాలు, సూచనలమేరకు మండలంలో పలు గ్రామ పంచాయతీలలో ఆదివారం చలివేంద్రాలను ఏర్పాటు చేసినట్లు మండల పంచాయతీ అధికారి కుమార్ వర్మ తెలిపారు. వేసవి దృష్ట్యా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అన్ని గ్రామాల్లో తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించినట్లు కూడా ఆయన తెలిపారు. అన్నిగ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు దీనిపై దృష్టి సారించాలని ఆయన కోరారు. ఇదిలా ఉండగా వేసవికాలం దృష్ట్యా మంచినీటి సమస్య లేకుండా తగు చర్యలు తీసుకుంటున్నట్లు ఎంపీటీఓ ఈశ్వర రావు, అర్డబ్ల్యూఎస్ జేఈ పవన్ కుమార్లు తెలిపారు.

వాలంటీర్ల సెల్‌ఫోన్లు స్వాధీనం

విశాలాంధ్ర-సీతానగరం : ఎన్నికల కమిషన్ జారీచేసిన ఆదేశాలు మేరకు, జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు మండలంలోని 35గ్రామ పంచాయతీల నుండి వాలంటీర్ల సెల్ ఫోన్లు, సిమ్ కార్డులు,డిజిటల్ బయోమెట్రిక్ తదితర సామాగ్రిని ఆదివారం స్వాధీనం చేసుకున్నామని ఎంపిడిఓ ఈశ్వరరావు తెలిపారు. స్వాధీనం చేసుకున్న సెల్ ఫోన్లు తదితర సామాగ్రిని జిల్లా కలెక్టర్ కార్యాలయానికి అందజేసినట్లు తెలిపారు. ఇదిలా ఉండగా ఏప్రిల్ నెల పింఛన్లు ఈనెల 3నుండి పంపిణీ చేయడం జరుగుతుందని చెప్పారు.సచివాలయం సిబ్బంది పంపిణీ చేస్తారని తెలిపారు. ఇదిలా వుండగా మండలంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి తూచ తప్పకుండా అమలు జరుగుతున్నట్లు చెప్పారు.సోమవారం పెదభోగిలి మేజర్ పంచాయతీలో వైఎస్ఆర్సీపీ అభ్యర్థి జోగారావు ప్రచారానికి ఉదయం పూట పార్వతీపురం ఆర్ ఓ అనుమతి ఇచ్చారని తెలిపారు. ప్రచారాన్ని ఎఫ్ ఎస్ టీమ్ పర్యవేక్షణ చేస్తుందని చెప్పారు.

108లో ప్రసవం

విశాలాంధ్ర-అనంతగిరి : అనంతగిరి మండలంలో బూడి గ్రామానికి చెందిన జై సన్యాసమ్మ పురిటి నొప్పులతో బాధపడుతుంటే బంధువులు 108కి ఫోన్ చేయగా సరైన సమయానికి 108 వచ్చి సన్యాసమును ఆసుపత్రికి తరలిస్తూ ఉండగా మార్గమధ్యంలో కొత్తమ్మ తల్లి గుడి దగ్గరికి వచ్చేసరికి కాన్పు జరిగింది. ఆమెకి ఇది మూడో కాన్పు కాగా, ఇందులో ఆడపిల్ల ప్రసయించిందని పైలెట్ ఎంఎస్ఎన్ మూర్తి ఈఎంటిఈ రమేష్ తల్లి బిడ్డ క్షేమమని విలేకరులకు తెలిపారు.

జీవ రాశులన్నింటికీ అత్యంత ముఖ్యమైన అవయవం కళ్లు

విశాలాంధ్ర-బెలగాం : ఈ ప్రపంచంలో జీవించే జీవ రాశులు అన్నింటికీ అత్యంత ముఖ్యమైన అవయవం కళ్లు ఈ కళ్ల పనితీరును బట్టి జీవన విధానం ఉంటుంది. మానవ దేహంలో కళ్లే అత్యంత ప్రాధాన్యత కలిగినవి. అందుకే మన పూర్వీకులు "సర్వే%శీ%ద్రియానాం - నయనం ప్రదానం" అన్నారు. మన ఊహాగానాలు బంధించి అపురూపమైన అనుభవాలను మనకు మిగిల్చే కళ్లే లేకపోతే జీవితం అంతా అంధకారం. పుట్టుకతో కళ్లు లేకుంటే అది పూర్తిగా చీకటి ప్రపంచం. కంటి జబ్బులతో చూపు కోల్పోతే అది ఇంకా నరకం. కొంతకాలం వెలుగుల ప్రపంచాన్ని చూశాక అదే చూపు కోల్పోయి చీకటి ఐతే మనిషి భరించడం చాలా కష్టం. అందుకే కళ్ళను నిత్యం కాపాడుకోవడం మన భాద్యత అని గుర్తుంచు కోవాలి. ఇప్పుడున్న వైద్య సదుపాయాలతో కంటిని కాపాడుకోవడం చాల తేలిక కావటం మన అదృష్టం. కళ్లు నిత్యం తడిగా ఉంటాయి. కంటి నిండా నీరు ఉంటుంది. ఒక విధంగా చెప్పాలంటే నేత్రాలు నిండు జలాశయం వంటిది. మనిషి నిర్లక్ష్యం కారణంగా కంటిలో తడి ఆరిపోయి చూపు పోయే ప్రమాదం ఉంది. అన్ని ఇంద్రియాలలో కన్ను చాలా విలువైనది. అందమైన ఈ ప్రపంచం చూడాలి అంటే కళ్లు కలకాలం చల్లగా ఉండాలి. ఈ వేసవి కాలంలో ఎండలు తీవ్రంగా వున్నందువల్ల ఉష్ణోగ్రతలు పెరిగి వేడికి కన్ను పొడిబారి మనిషి దుష్ప్రవర్తన కారణంగా కంటి సమస్యలు ఏర్పడి చూపు కోల్పోయి అంధత్వంనకు దారి తీస్తున్నది. మనిషి నిముషానికి ఎనిమిది సార్లు కంటి రెప్పలు ఆర్పుతూ ఉంటాడు. అలా చేయడం ద్వారా కార్నియాకు (నల్ల గుడ్డు) అవసరమైన నీరు చేరి కళ్లు ఎండిపోకుండా చేస్తాయి. ఈ కాలంలో ప్రయాణిస్తున్న వారికి వేడిగాలులు దృష్ట్యా తడి ఆరిపోయి కంటిలో లూబ్రికేటింగ్ (సరళత) తగ్గి దురద పెరిగి చూపు, వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. వేసవి ప్రయాణంలో కంటి రెప్పలు నిమిషానికి రెండు నుంచి మూడు సార్లు మాత్రమే కొట్టుకుంటూన్నాయని ఒక సర్వేలో వెల్లడించారు. దీని ఫలితంగా కంటి సమస్యలు వచ్చి చూపు తగ్గే అవకాశం, తీవ్రమ్మైన తలనొప్పి వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.

పొడిబారిన కన్ను లక్షణాలు : వెలుతురులో కళ్లు స్పష్టంగా కనబడకుండా వుండడం, నిలువుగా ఉన్న వస్తువులు, వైర్లు, గీతలు వంగినట్టుగా కనిపించడం, కళ్లముందు వున్న ప్రదేశంలో చుక్కలుగా కనిపించడం, ఒకే వస్తువు రెండుగా కనిపించడం, దీపం గాని బల్బ్ గాని దాని చుట్టూ ఇంద్రధనుస్సు లాగా రంగులు కనిపించడం, కంప్యూటర్లలో పనిచేస్తున్న వారికి తీవ్రంగా తలనొప్పి, కళ్లు తిరగడం, దురద, మంట, నీరు కారడం మొదలగు లక్షణాలు వుంటే వెంటనే నేత్ర వైద్యుణ్ణి సంప్రదించి తగు చికిత్స పొందుతూ కంటి చూపు కాపాడు కోవాలని జిల్లా కంటి వెలుగు నేత్ర వైద్య అధికారి డా. జీరు నగేష్ రెడ్డి తెలిపారు.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు : వేసవి కాలంలో ప్రయాణిస్తున్న వారు తప్పనిసరిగా కళ్ల జోళు ధరించాలి. ప్రయాణంలో సెల్ ఫోన్ వినియోగం తగ్గించాలి. కంప్యూటర్ల వద్ద గంటల కొద్దీ గడపరాదు .కంటి రెప్పలు ఎక్కువ సార్లు కొట్టుకొనే విధంగా ప్రయత్నించాలి. తరచూ ముఖానికి చల్లని నీటితో కడుక్కొనే ప్రయత్నం చేయాలి. కంటికి దురదలు వచ్చే సమయంలో చేతితో నలపరాదు. ఈ వేసవి కాలంలో ప్రతీ ఒక్కరూ కళ్లపై అత్యంత శ్రద్ధ వహించి కంటికి ఎక్కువ వేడి తగలకుండా కళ్లజోళ్లు ధరించి చూపు కాపాడు కోవాలని సూచనలు చేశారు. అలాగే ఎవరయినా పొడి బారిన కళ్లతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నవారు నేత్ర వైద్యులను సంప్రదింపులు చేసి చికిత్స పొంది కంటి చూపు కాపాడు కోవాలని సూచించారు.

మీసాల సేవలు అభినందనీయం

విశాలాంధ్ర-సీతానగరం: ప్రాదమిక పాఠశాలలో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయునిగా 1989లోచేరి గణితం స్కూల్ అసిస్టెంటుగా, జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల ప్రధానోపా ద్యాయులుగా పనిచేసిన మీసాల సన్యాసినాయుడు సేవలు అభినందనీయమని మండల విద్యాశాఖాధికారులు సూరిదేముడు, వెంకటరమణలు, పలువురు హెచ్ఎంలు , వివిధ ఉపాధ్యాయసంఘాల నాయకులు, ఉపాధ్యాయ సిబ్బంది, తల్లిదండ్రులు, నాన్ టీచింగ్ సిబ్బంది, పూర్వ విద్యార్థులు, స్నేహితులు తెలిపారు. మండలంలోని బూర్జ జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల హెచ్ఎంగా పనిచేసిన మీసాల సన్యాసిరావు ఆదివారం నాడు పదవీవిరమణచేసారు. ఈసందర్భంగా ఆయనకు సిబ్బంది, విద్యార్థులు, శ్రేయోభిలాషులు, కుటుంబ సభ్యులు, బందువులు, స్నేహితులు, పూర్వ విద్యార్థులు ఘనంగా సత్కరించి సన్మానించారు. ఆయన సేవలను కొనియాడారు. మీసాల మితభాషి, నిగర్వి, నిరాడంబరుడు, సౌమ్యుడు, కర్తవ్య దీక్షాపరుడని, ఎంతో మంది విద్యార్థులను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దిన వ్యక్తని వారంతా కొనియాడారు. ఎంతోమందిని ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దిన మీసాల గణితంలో పిల్లలకు ఉండే భయాన్ని పోగొట్టి ఉన్నతస్థాయికి చేరుకునేల చేసారని తెలిపారు. సన్మానగ్రహీత మీసాల మాట్లాడుతూ 1989లో తాను పిరిడిలో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయునిగా చేరానని, నందబలగ, అలజింగి, గాదెల వలసలో గణితం స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేసిన తాను 2021లో బూర్జ ఉన్నత పాఠశాల హెచ్ఎంగా చేరినట్లు తెలిపారు. అందరితో సరదాగా ఉండి తనసర్వీసులో పిల్లలకు ఉత్తమవిద్యను అందించేందుకు తనవంతు కృషి చేసినట్లు తెలిపారు. నేడు తనకు జరిగిన సన్మానానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో నిడగల్లు, మరిపివలస, గాదెలవలస, సీతానగరం, ఆర్ వెంకమ్మపేట ఉన్నత పాఠశాలల హెచ్ఎంలు శివున్నాయుడు, తవిటినాయుడు, శంకరరావు, ప్రసన్నలక్ష్మి, వెంకటరమణ, పెంట రామకృష్ణ, మీసాల చినగౌరినాయుడు, కిలపర్తి దాలినాయుడు తదితరులు పాల్గొన్నారు.

శ్రీమన్నారాయణ సేవలు అభినందనీయం : ఐటిడిఏ పిఓ, సబ్ కలెక్టర్

విశాలాంధ్ర-రంపచోడవరం : గంగవరం తాసిల్దారిగా సబ్ కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారిగా ఎం.శ్రీమన్నారాయణ అందించిన సేవలు అభినందనీయమని రంపచోడవరం ఐటీడీఏ పీవో సూరజ్ గొనారే, రంపచోడవరం సబ్ కలెక్టర్ ప్రశాంత్‌కుమార్ అన్నారు. 37 సంవత్సరాలుగా రెవిన్యూ శాఖలో సేవలందించి, పదవి విరమణ చేస్తున్న శ్రీమన్నారాయణను స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ మరియు గంగవరం తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పదవీ విరమణ వీడ్కోలు సన్మాన కార్యక్రమానికి రంపచోడవరం ఐటీడీఏ పీవో , సబ్ కలెక్టర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిఓ ప్రసంగిస్తూ విధి నిర్వహణలో నిబద్ధతతో పనిచేసే తాసిల్దారుల్లో శ్రీమన్నారాయణ ఒకరన్నారు. ఐటీడీఏ ద్వారా అనేక కార్యక్రమాలు రెవిన్యూ శాఖలో ముడిపడి ఉన్నాయని, వాటిని తమ దృష్టికి తీసుకురావడంలో పరిష్కరించడంలోనూ శ్రీమన్నారాయణ ఎంతో కృషి చేశారన్నారు. బి రంపచోడని సబ్ కలెక్టర్ ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ ఎంతో అనుభవం గల అధికారి శ్రీమన్నారాయణ అన్నారు. పదవి విరమణ సన్మాన కార్యక్రమానికి నేను హాజరైన తొలి సన్మాన కార్యక్రమం. నాకు చాలా ఆనందంగా ఉంది అన్నారు. గంగవరం తహసిల్దార్‌గా ఆయన అందించిన సేవలను మరువలేనన్నారు. డివిజినల్ సర్వే ఇన్సక్టర్, దేవేంద్రుడు మాట్లాడుతూ మూడు సంవత్సరాలుగా శ్రీమన్నారాయణ ఎన్నో సలహాలు సూచనలు అందించారన్నారు. ప్రధానంగా ఫ్రీ సర్వే విజయవంతంగా నిర్వహించడం విషయంలో శ్రీమన్నారాయణ ఎంతో సహకారం అందించారని కొనియాడారు. రంపచోడవరం గంగవరం తాసిల్దార్లు కృష్ణ జ్యోతి సత్య సులోచన, మాట్లాడుతూ శ్రీమన్నారాయణ సేవలను ఆదర్శంగా తీసుకొని తాము పని చేస్తామని వారు పేర్కొన్నారు.

పిహెచ్సి వైద్యాధికారి సాయి రతన్ మాట్లాడుతూ మండలంలో ప్రభుత్వ ఉద్యోగులకు రోల్డ్ మోడల్ గా నిలిచారన్నారు. ఈ సందర్భంగా రంపచోడవరం సబ్ కలెక్టర్ కార్యాలయం తరపున ఐటీడీఏ తరఫున సబ్ కలెక్టర్ పిఓలు శ్రీమన్నారాయణను దుస్సాల్వాల్తో సత్కరించి అభినందనలు తెలిపారు. ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ డివిజన్ కార్యదర్శి ఫయాజ్ భాష రెవెన్యూ ఉద్యోగులు తరఫున నూతన వస్త్రాలు సన్మాన పత్రం జ్ఞాపకం అందజేసి ఘనంగా సత్కరించారు. అలాగే మారేడుమిల్లి రాజవొమ్మంగి దేవీపట్నం తాసిల్దార్లు వారి తరఫున ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్లు శ్రీధర్ వీరభద్రరావు రాంబాబు తదితరులు ప్రసంగించారు. అత్యంత ఘనంగా ఈ కార్యక్రమంలో గంగవరం మండలానికి చెందిన రెవెన్యూ ఉద్యోగులు ఉద్యోగులు పాల్గొన్నారు.

పాడేరు నియోజకవర్గానికి శాపంగా మారిన పొత్తులు

తెదేపా మండల అధ్యక్షుడు పూర్ణచంద్రరావు.

విశాలాంధ్ర-చింతపల్లి : పాడేరు నియోజకవర్గానికి పొత్తులు శాపంగా పరిణమించాయని తెదేపా మండల అధ్యక్షుడు కిలో పూర్ణచంద్రరావు అన్నారు. ఆ పార్టీ నాయకులతో కలిసి ఆదివారం చింతపల్లిలో ఆయన మాట్లాడుతూ నమ్మిన పార్టీ కోసం గిడ్డి ఈశ్వరి నియోజకవర్గ ఇన్చార్జ్ గా అంతా తానై గడచిన ఐదేళ్లుగా అధికార వైకాపా వైఫల్యాలను ఎండగడుతూ తెలుగుదేశం పార్టీ తలపెట్టిన ప్రతి కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించారన్నారు. నియోజకవర్గంలో గిరిజనులకు అండగా ఉండడం గిడ్డి ఈశ్వరి చేసుకున్న పాపమా, నమ్ముకున్న నియోజకవర్గ ప్రజలకు అధిష్టానం ఇచ్చిన శాపమా, సీనియర్ నాయకులుగా ఉన్న నాయకులంతా గడచిన ఐదేళు గా తెలుగుదేశం తలపెట్టిన కార్యక్రమాలను పార్టీ శ్రేణులతో కలిసి ఎందుకు నిర్వహించలేకపోయారన్నారు. గిరిజన చట్టాలు, హక్కుల కోసం గిరిజనుల తరఫున ఉద్యమిస్తున్న గిడ్డి ఈశ్వరి చట్టసభలలో వాగ్దాటిని వినిపిస్తుందన్న ఒకే ఒక్క కారణంతో నోరు మెదపని కొత్త నాయకులను తెరమీదకు తీసుకువచ్చారన్నారు. సీనియర్ నాయకులు అని చెప్పుకునే వారు తెదేపాను 20 ఏళ్ల క్రితం కనుమరుగు చేశారన్నారు. నేడు గుడ్డి ఈశ్వరి పార్టీని తన భుజస్కంధాలపై వేసుకుని నేడు పార్టీకి పూర్వ వైభవం తీసుకువచ్చారన్నారు. 20 ఏళ్ల చరిత్రను తిరగ రాసిన గిడ్డి ఈశ్వరికి బంగపాటు కలిగించడం పార్టీకి శ్రేణులకు తగునా అని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా అధిష్టానం పునరాలోచన చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

కలసి పనిచేద్దాం వైసిపిని ఓడిద్దాం : విజయచంద్ర

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: బిజెపి జనసేన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరము కలిసి పనిచేద్దాం వైసిపి పార్టీని ఇంటికి పంపిద్దాం అని మూడు పార్టీల ఉమ్మడి అభ్యర్థి బోనేల విజయచంద్ర అన్నారు. ఆదివారం పార్వతీపురం పట్టణ జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన నాయకులు చందక అనిల్ ఆధ్వర్యంలో జనసేన ఆత్మీయ కలయిక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీడీపీ, బిజెపి జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థి బోనెల విజయచంద్ర పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీజేపీ, జనసేన తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పార్వతీపురం నియోజకవర్గంలో విజయం సాధించే లక్ష్యంతో జనసేన సైనికులు మీ వంతుగా గెలిపించేందుకు పోరాడాలని పిలుపునిచ్చారు. పార్వతీపురం నియోజకవర్గం లో జనసేన, బిజెపి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా నన్ను గెలిపించండి మీకు సేవకుడుగా ఎల్లవేళలా మీ అందరికీ అందుబాటులో ఉంటా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలోటిడిపి నాయకులు గొట్టపు వెంకటనాయుడు, సీతారాం, వెంకటేష్, రామారావు, భాస్కర్ రావు, జనసేన నాయకులు చందక అనిల్, గోవిందమ్మ, కరుణ, ముఖేష్, సురేష్, కాళీ, మరియు టిడిపి, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

100 మందికి వైద్య సేవలు

విశాలాంధ్ర-రంపచోడవరం : రామ కృష్ణ మిషన్ గిరిజన సంచార వైద్య శాల రాజమండ్రీ వారి అధ్వర్యంలో లో ఆదివారంనాడు రంపచోడవరం శివారు సిరిగిందల పాడులో నిర్వహించిన వైద్య శిభిరం సుమారు 100మంది వైద్య సేవలు పొందినట్టు రామ కృష్ణ మిషన్ కార్యదర్శి స్వామి పరిజ్ఞేయనందజీ మహారాజ్ తెలిపారు .ఈ వైద్య శిబిరం లో రామకృష్ణ మఠం ఆఫీస్ ఇంఛార్జి స్వామీ వేధ విద్య నంద మహారాజ్ పాల్గొన్నారు ఈ వైద్య శిబిరం లో డా. దాసరి ఉమ మహేష్. డా.రాయుడు శ్రీనివాస్ డా. ఎస్. సంపత్ కుమార్ పాల్గొని వైద్య సేవలు అందించినట్లు స్వామీజీ తెలియ జేశారు , ఈ వైద్య శిబిరం లో అవసరం అయిన వారికి 50మందికి రక్తపరీక్షలు, 08 గురికీ థైరాయిడ్ పరీక్షలు, 04గురుకి ఫిజియథెరపీ లు, 06గురికి ఎక్స్ రే లు,చేసినట్లు స్వామీజి తెలిపారు. రామకృష్ణ మిషన్ అందిస్తున్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని స్వామీజీ పేర్కొన్నారు. ఈ వైద్య శిబిరంలో క్యాంప్ కో-ఆర్డినేటర్ కానుమోను శ్రీనివాస్, , మరియు సిబ్బంది పాల్గోన్నారు .రోగులకు, సహాయకులు కు అన్నదానం నిర్వహించినట్లు స్వామీజీ తెలిపారు.

విజయ్ చంద్రను గెలిపించాలని టీడీపీ నాయకుల ప్రచారం

విశాలాంధ్ర-పార్వతీపురం/సీతానగరం/బలిజిపేట : రానున్న ఎన్నికల్లో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా చేసేందుకు తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని ఉమ్మడి పార్టీల అభ్యర్థి బోనెల విజయ్ చంద్ర, మాజీ ఎమ్మెల్సీ జగదీష్, మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు విజ్ఞప్తి చేస్తున్నారు. అదివారం వారు పార్వతీపురం పట్టణంలోని నాయకులతో కలిసి ప్రచారాన్ని నిర్వహించారు. మండలంలోని ప్రచారాన్ని నిర్వహించారు. వారితో పాటు పలు గ్రామాల్లో టీడీపీ, జనసేన, బీజేపి నాయకులు అభిమానులు కార్యకర్తలు ప్రచారాన్ని నిర్వహిస్తున్నారని చెప్పారు. టీడీపి మినీ మ్యానిఫెస్టో గూర్చి వివరించారు. ఈకార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు. పట్టణంలో టీడీపీ నాయకులు ద్వారపురెడ్డి శ్రీదేవి, గుంట్రెడ్డి రవికుమార్, మజ్జివెంకటేష్, మజ్జి కృష్ణ మోహన్ బార్నాల సీతారాం, కోరెడ్ల నారాయణరావు, గౌరునాయుడు తదితరులు ప్రచారాన్ని నిర్వహించగా, పార్వతీపురం మండలంలోని గొట్టాపు వెంకటనాయుడు, బోనుదేవీచంద్రమౌళి, గొరజాన చంద్రమౌళిలు ప్రచారాన్ని నిర్వహించారు. బలిజిపేటమండలంలో టీడీపీ అద్యక్షుడు పెంకి వేణుగోపాలనాయుడు, రామ్మోహన్ నాయుడు, మామిడి రాజశేఖర్, మామిడి సాయి తదితరులు ప్రచారం నిర్వహించారు. సీతానగరం మండలంలోని గ్రామాలలో టీడీపీ నాయకులు పెంట సత్యంనాయుడు, రౌతు వేణుగోపాల్, సాల హరి, తెంటు వెంకట అప్పలనాయుడు, అరవింద్, బుడితి శ్రీను, లక్ష్మణరావు, బలగశ్రీను, రెడ్డి సింహాచలం నాయుడు , పారినాయుడు, రమేష్, తెంటు రామారావు భోగిశంకరరావు, తదితరులు పాల్గొన్నారు. తెలుగుదేశం అధినేత చంద్రబాబునాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలుగురించి, మినీ మ్యానిఫెస్టో గూర్చి వివరిస్తూ టీడీపి అభ్యర్ధిగా పోటీ చేస్తున్న విజయ్ చంద్రను గెలిపించాలని కోరుతున్నారు.

నేడు కొత్తపల్లి గీతకు ద్విచక్ర వాహనాలతో ఘన స్వాగతం : అరకుపార్లమెంటు ఉమ్మడి ఎంపీ అభ్యర్థిగా ప్రకటనచేసిన కొత్తపల్లి గీత సోమవారం పార్వతీపురం మొదటి సారి రానున్నందున ఆమెకు సీతానగరం మండలంలోని లచ్చయ్యపేట నుండి ద్విచక్ర వాహనాలతో పార్వతీపురంవరకు ర్యాలీగా తీసుకొని వెళ్ళడానికి టీడీపీ, బీజెపి , జనసేననాయకులు ,కార్యకర్తలు అభిమానులు ,శ్రేయోభిలాషులు తీసుకొని వెళ్తామని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి విజయ్ చంద్ర తెలిపారు. అంతా లచ్చయ్యపేట వద్దకు రావాలని కోరారు.

పాడేరు అసెంబ్లీ కూటమి అభ్యర్థి గెలిచేలా కార్యకర్తలు పనిచేయాలి

పాడేరు అసెంబ్లీ కన్వీనర్ కూడా కృష్ణారావు

విశాలాంధ్ర -జీకే వీధి: పాడేరు అసెంబ్లీ నియోజవర్గంలో ఎన్డీఏ కూటమి అభ్యర్థులను గెలిచేలాగా పార్టీ ఆదేశాల మేరకు కార్యకర్తలందరూ పనిచేయాలని భారతీయ జనతా పార్టీ పాడేరు అసెంబ్లీ కన్వీనర్ కూడా కృష్ణారావు కొరారు. కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెదుతున్న రాష్ట్ర ప్రభుత్వం అవి అమలు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందిందనీ. ఇటువంటి ప్రభుత్వాన్ని మళ్లీ గెలిపిస్తే ప్రజలు ఇబ్బంది పడాల్సి వస్తుందని ఆయన అన్నారు. బిజెపి, టిడిపి, జనసేన మూడు పార్టీల కార్యకర్తలందరూ ఎన్డీఏ కూటమి అభ్యర్థికి గెలుపు కోసం పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు వనపల జోగిరాజు కార్యదర్శి, లకే రాము జిల్లా ఉపాధ్యక్షులు మొట్టడం లక్ష్మణరావు, మండల ప్రధాన కార్యదర్శి లకే ప్రసాదరావు, జిల్లా కిషన్ మోర్చకార్యదర్శి మత్స్యరాస రామ్ కిరణ్ కుమార్ రాజు, చింతపల్లి మండల ప్రధాన కార్యదర్శి సాగిన నరేంద్ర ప్రసాద్, మామిడి పాపారావు, వరుణ్ రాజ్ పోట్టుకూరి శ్రీను ,కార్యకర్తలు పాల్గొన్నారు.

కూనవరం వీఆర్ పురం మండలాలకు కొత్త సబ్ ఇన్స్పెక్టర్లు

విశాలాంధ్ర-వి. ఆర్. పురం : అల్లూరి సీతారామరాజు జిల్లా కూనవరం విఆర్ పురం మండలాలకు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ (ఎస్ఐ)లు ఆదివారంబాధ్యతలు తీసుకున్నారు వారిలో కూనవరం పోలీస్ స్టేషన్ కు కే శ్రీనివాసరావు, స్పెషల్ బ్రాంచ్ పాడేరు నుండి బదిలీపై ఇక్కడికి రావడం జరిగింది. గతంలో వారు ఏలూరు త్రీ టౌన్, బొమ్మూరు, తణుకు టౌన్, జడ్డంగి, విజయవాడ సిసిఎస్‌లలో పనిచేసి ఉన్నారు. విఆర్ పురం మండలం పోలీస్‌స్టేషన్‌కు కే.నాగరాజ్ ఎస్ఐ బాధ్యతలు స్వీకరించారు,

అత్యధిక పని దినాలు సాధించిన రాజవొమ్మంగి మంలం



విశాలాంధ్ర-రాజవొమ్మంగి : రాజవొమ్మంగి మండలం ఉపాధి హామీ పథకం చరిత్రలో మొట్టమదటిసారిగా 654047 పని దినాలు ఈ సంవత్సరం మార్చ్ నెలాఖరుకి సాధించడం జరిగిందని, ఇంతకు ముందు ఎప్పుడూ ఇన్ని పని దినాలు చెయ్యలేదని ఎపిఓ సురేష్ కుమార్ తెలిపారు, ఇన్ని పని దినాలు పని చేసి రాజవొమ్మంగి మండలం 11 మండలాల్లో ప్రధమ స్థానంలో నిలిచిందని, అదే విధంగా 3194 కుటుంబాలు 100 రోజులు పనులు పూర్తి చేశారని, సగటున 77.48 రోజులు పని కల్పించి 15 కోట్ల 84 లక్షలు రూపాయలు కూలీల కాతాల్లో వేతనాలు రూపంలో జమ చేయడం జరిగిందని తెలిపారు.

నిరుపేదలకు సేవ చేయడంలోనే సంతృప్తి

నిరుపేద వృద్ధులు మహిళలకు వస్త్రదానం చేసిన చేయూత వారియర్స్ ట్రస్ట్

విశాలాంధ్ర-చింతపల్లి : నిరుపేదలకు సేవ చేయడంలోనే సంతృప్తి ఉందని చేయూత వారియర్స్ ట్రస్ట్ చైర్మన్ దూనబోయిన రమణ అన్నారు. మండలం, బెన్నవరం పంచాయితీ వట్టిబూసుల మోడల్ కోలనిలో నివాసం ఉంటున్న 40 మంది నిరుపేద వృద్ధులు, మహిళలకు ఆదివారం చేయూత వారియర్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వస్త్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేయూత వారియర్స్ ట్రస్ట్ సభ్యుల సహకారంతో నిరుపేద ప్రజలకు సేవ చేయడం సంతృప్తికరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు ఇందుగ శేఖర్, సాగిన జగన్, గంగల శివ తదితరులు పాల్గొన్నారు.